
సాక్షి
చిత్తూరు
బుధవారం । 4 । అక్టోబర్ । 2023



అంగరంగ వైభవంగా పోలేరమ్మ సంబరం

వెంకటగిరి జాతర అంగరంగ వైభవంగా సాగుతోంది. - 8లో



అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

పిచ్చాటూరు మండలంలోని శ్రీరామాపురం వద్ద మంగళవారం ఉదయం ఆరుగురు అంతర్రాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. - 8లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	24
తిరుపతి	35	24
తిరుమల	31	21
గూడూరు	38	27
నగరి	36	25

న్యూస్‌రీల్

6న సీనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఐరాల: సీనియర్ సాఫ్ట్‌బాల్ ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌యాదవ్, కార్యదర్శి రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐరాల జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరగనున్న ఈ పోటీలకు హాజరుకానున్న క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకుని రావాలన్నారు. ఇక్కడ నిర్వహించిన పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 16, 17, 18వ తేదీల్లో కర్నూలులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 95818 87409, 70139 89059 సంప్రదించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ఐదో విడత అడ్మిషన్లకు అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని చిత్తూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 7 ప్రభుత్వ, 10 ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో అడ్మిషన్లకు ఈ నెల 7వ తేదీలోపు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు iti.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాలలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 9వ తేదీన, ప్రైవేట్ కళాశాలలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 10 తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 77999 33370 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కట్టుదిట్టంగా ఎఫ్‌ఏ 2 పరీక్షలు



కత్తెరపల్లి జెడ్పీ హైస్కూల్‌లో పరీక్షను పరిశీలిస్తున్న ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి హేమారెడ్డి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా తొలిరోజు మంగళవారం ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 2 పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి హేమారెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పరీక్షలు జరిగాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికారులు జారీ చేసిన షెడ్యూల్ మేరకు ఫార్మేటివ్ పరీక్షలు ఒకటి నుంచి పదో తరగతి వరకు జరుగుతాయన్నారు. ఈ నెల 6 వ తేదీ వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 94,901 మంది, ఆరు నుంచి పదో తరగతి వరకు 1,11,750 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. తొలిరోజు పరీక్షను పలు పాఠశాలల్లో తనిఖీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా కరణం లక్ష్మీప్రసాద్



సర్టిఫికెట్ అందుకుంటున్న కరణం లక్ష్మీప్రసాద్

చిత్తూరు కలెక్టరేట్ : నగరానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస శిక్షకుడిగా ఎంపికయ్యారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 30 రోజుల శిక్షణలో ఆయన పాల్గొన్నారు. ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు, ప్రముఖ సినీనటుడు కేవీ ప్రదీప్ చేతుల మీదుగా వ్యక్తిత్వ శిక్షకుడిగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తానని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన్ని డీఈఓ విజయేంద్రరావు, డీవైఈఓ చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లోని 22 కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 80,551 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 32,028 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ. 4.27 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది.

'ఆరోగ్యాంధ్రప్రదేశ్.. పేదరికమే కొలమానం.. సంక్షేమం.. అభివృద్ధే ప్రభుత్వ అజెండా.. ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి.' అని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

- తాగునీటి సమస్య పరిష్కరించాం
- మండలస్థాయిలో సమీక్షలు నిర్వహించేలా చర్యలు
- ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- జెడ్పీ సమావేశంలో రాష్ట్ర మంత్రులు నారాయణస్వామి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరు రూరల్: ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జెడ్పీ కార్యాలయ ఆవరణలోని వైఎస్సార్ సభా వేదికలో మంగళవారం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన జెడ్పీ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులతోపాటు ఎంపీ రెడ్డెప్ప, జేసీ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ధనంజయరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం గత నెల 30వ తేదీన ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాలకు సంబంధించి జిల్లాకు చెందిన మంత్రులు, జిల్లా కలెక్టర్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగ నియామకాలను చేపట్టామన్నారు. మండలాల్లో తాగునీటి కొరతను ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ సహకారంతో పరిష్కరించామన్నారు. వివిధ అభివృద్ధి పథకాల కోసం రెండేళ్లలో దాదాపు రూ.70 కోట్లు మంజూరు చేసి, 70 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గానికి మరికొన్ని ఇళ్లు మంజూరు చేయాలన్నారు. జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాను ప్రగతిపథంలో పయనింపజేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జెడ్పీ ద్వారా జిల్లాలో చేపట్టిన పనులు 2023 నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

హెల్త్‌క్యాంపు పకడ్బందీగా నిర్వహించాలి

ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని, వారికి అవసరమైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా ఓ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలన్నారు. వైద్యసేవల అమలులో రాష్ట్ర ప్రభుత్వం భేష్ అనిపించుకుందన్నారు. నాడు–నేడు కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

నాలుగేళ్లుగా అర్హులందరికీ పథకాలు

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పేదరికం కొలమానంగా ప్రభుత్వం నాలుగేళ్లుగా అర్హులకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. క్రమం తప్పకుండా జెడ్పీ సర్వసభ్య సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, మండల పరిధిలో సమీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజా సమస్యలను సభ ముందుకు తీసుకువచ్చి పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రతి 15 రోజులకొకసారి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమావేశాలు నిర్వహించాలన్నారు. గృహ నిర్మాణ పురోగతిలో జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారుల పట్టాలను రద్దు చేసి, అర్హులైన వారికి మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు.

సభలో సమస్యలు ఇలా..

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ఎరువుల షాపులపై పర్యవేక్షణ లేదని స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని నివేదించారు. కార్వేటినగరం మండలం పీహెచ్‌సీలో ఖాళీలు భర్తీ చేయాలని సభలో స్థానిక ప్రజాప్రతినిధి కోరారు. తిరుపతి జిల్లా పాకాల మండలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించాలని, సత్యవేడు మండలానికి పీఆర్‌ఏఈని కేటాయించాలని, శ్మశాన వాటికలకు వెళ్లే రోడ్డును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయాలని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు సభకు విన్నవించారు. బాలికల వసతి గృహాల్లోని సమస్యలు, రెవెన్యూ తదితర సమస్యలను మంత్రులకు తెలియజేశారు. దీనిపై ఆయా శాఖ అధికారులు స్పందించారు. ఆస్పత్రుల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మండిపడ్డారు. తర్వాత మంత్రులు మీడియాతో మాట్లాడారు. ముందుగా జెడ్పీ చైర్మన్, సీఈఓలు మంత్రులకు పుష్పగుచ్ఛంతో సభకు స్వాగతం పలికారు. తిరుపతి డీఆర్వో పెంచల కిషోర్, రాష్ట్ర జానపదకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ శైలజారెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకట్‌రెడ్డి యాదవ్, అధికారులు విజయ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఏపీపీఎస్‌సీ పరీక్షకు 64 మంది హాజరు

చిత్తూరు కలెక్టరేట్ : ఏపీపీఎస్‌సీ పరీక్షకు 64 మంది అభ్యర్థులు హాజరయ్యారని డీఆర్వో రాజశేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ఆర్‌వీఎస్ నగర్‌లో ఉన్న ఎస్వీ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం పరీక్ష నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రొబెషన్ ఆఫీసర్ గ్రేడ్ 2, టెక్నికల్ అసిస్టెంట్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్, పలు కేడర్ల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. 152 మంది అభ్యర్థులకు గాను 64 మంది హాజరయ్యారని డీఆర్వో తెలిపారు.

21న ప్రత్యేక లోక్‌అదాలత్



కరుణకుమార్

చిత్తూరు అర్బన్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈనెల 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఐ.కరుణకుమార్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరులోని న్యాయసేవా సదన్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి, మదనపల్లెలో నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌లో రెవెన్యూ సమస్యలు, భూ సేకరణ, పాసు పుస్తకాలు, మోటారు వాహన ప్రమాదాలు– బీమా కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కక్షిదారులు పెండింగ్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలన్నారు. అదాలత్‌ను విజయవంతం చేయడానికి రెవెన్యూ, బీమా సంస్థల అధికారులు చొరవ చూపాలన్నారు.

6న కాణిపాకం హుండీ లెక్కింపు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి హుండీ కానుకల లెక్కింపు ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వెంకటేశు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి స్వామివారి ఆస్థాన మండపంలో నిర్వహించే హుండీ లెక్కింపునకు ఆలయాధికారులు, సిబ్బంది అందరూ హాజరు కావాలని కోరారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



క్యాంపును పరిశీలిస్తున్న మేయర్ అముద, కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యంగా ఉంటే అంతకుమించిన అదృష్టం ఏదీ లేదని నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ జె అరుణ అన్నారు. చిత్తూరు నగరం మాపాక్షి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న గొప్ప మనసుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు వరంగా మారిందన్నారు. వైద్య శిబిరాలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రజలందరికీ ఆరోగ్యకరమైన లబ్ధిని కలిగిస్తోందన్నారు. ఇంటి వద్దనే బీపీ, డయాబెటిస్, యూరిన్ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రత్యేక వైద్య పరీక్షలు అవసరమైన వారికి ఈ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా మారాయని, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నట్లు చెప్పారు. కాగా వైద్య శిబిరానికి భారీగా ప్రజలు తరలివచ్చి వైద్య సేవలను పొందారు. వైద్య శిబిరంలో అమ్మ ఆస్పత్రి, సీఎంసీ ఆస్పత్రులకు చెందిన చిన్న పిల్లలు, ఆర్థోపెడిక్, న్యూరో, ఈఎన్టీ, కంటి పరీక్షలు, గైనకాలజీ, జెరియాట్రిక్ వంటి వైద్యుల వైద్య సేవలు అందించడంపై రోగులు సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారు. వైద్య పరీక్షల అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు బాబు, మధుబాబు, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్‌వో డాక్టర్ లోకేష్, ఎంఈఓలు సెల్వరాజ్, మోహన్, డీఈఈ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

ఇబ్బందిలేకుండా హెల్త్ క్యాంపులు

చిత్తూరు రూరల్: నగరంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని, ఈ నేపథ్యంలో నగరవాసులకు ఇబ్బంది లేకుండా హెల్త్ క్యాంపుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని డీఎంఅండ్‌హెచ్ ప్రభావతీదేవి పేర్కొన్నారు. చిత్తూరు నగరం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 7వ తేదీ నుంచి ప్రతి మూడు వార్డులకు హెల్త్ క్యాంపులు జరుగుతాయన్నారు. ప్రస్తుతం 7 నుంచి 10 వార్డులకు కలిపి ఒక క్యాంపు పెడుతున్నామని చెప్పారు.

పేదలకు ఉచితంగా ఖరీదైన వైద్యం

- దేశంలో ఎక్కడా ఇలాంటి సేవలు లేవు
- ప్రతి పేదకూ కార్పొరేట్ వైద్యం
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ సీఎం లక్ష్యం
- మంత్రి ఆర్‌కే రోజా



వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఆర్కేరోజా

నగరి : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి సర్కారు ఇచ్చిన రక్ష అని, పేదలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మంగళవారం మండలంలోని బీరకుప్పంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదకూ కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ముందస్తుగా వైద్యసిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి షుగర్, బీపీ, పల్స్, టెంపరేచర్ తదితర అంశాలపై సర్వే చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా 10,709 మందిని పరీక్షించగా వారిలో 553 మందిని ఉన్నత వైద్యం నిమిత్తం సిఫార్సు చేశారని చెప్పారు. బీరకుప్పంలో 894 కుటుంబాలు ఉంటే 876 సర్వే చేశారన్నారు. వారిలో వ్యాధిగ్రస్తులుగా గుర్తించిన వారికి శిబిరాల్లో గుండె సంబంధిత పరీక్షలు, బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు, ఇతర జనరల్ పరీక్షలు చేసి వైద్యచికిత్స అందించి, మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. అనారోగ్యంతో పేదలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను అమల్లోకి తెచ్చిందన్నారు. పైసా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ సేవలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సీఎం ఆశయమన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్న అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి అవకాశమిచ్చి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం అద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, ఢిల్లీ, ఎంపీడీఓ లీలామాధవి, సీడీపీఓ కృష్ణవేణి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ హరి, ఎంపీటీసీ సభ్యురాలు తులసి, సర్పంచ్‌లు సెల్వి, మోహన్, వైద్యాధికారి రమేష్, నాగరాజకుప్పం, బీరకుప్పం, కావేటిపురం పార్టీ కన్వీనర్లు జగన్‌మోహన్ రెడ్డి, రామచంద్ర, శశికుమార్, నాయకులు భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, మునస్వామి, దేవరాజ్, హెన్రీ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో డీపీ చాక్లెట్ రెండో యూనిట్

- నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం వైఎస్ జగన్



ప్రారంభోత్సవానికి సిద్ధంగా చాక్లెట్ పరిశ్రమ రెండో యూనిట్

వరదయ్యపాళెం: మండలంలోని కంచరపాళెం సమీపంలో నెలకొల్పిన డీపీ కోకోవ చాక్లెట్ పరిశ్రమ తమ రెండో యూనిట్‌ను సిద్ధం చేసింది. సుమారు రూ.100 కోట్లతో ఏర్పాటు చేసిన యూనిట్‌ను బుధవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు పరిశ్రమ ప్రాంగణంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు హెచ్‌ఆర్ మేనేజర్ శంకర్ రెడ్డి తెలిపారు.

ముక్కంటి సేవలో స్పీకర్ తమ్మినేని



స్పీకర్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

చంద్రప్రభ.. వరసిద్ధుడి శోభ



చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా స్వామివారు మంగళవారం రాత్రి చంద్రప్రభ వాహనంపై విహరించారు. వేకువ జామున వినాయకుని మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి, అర్చన, చందన అలంకరణ చేసి, పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి అలంకార మండపంలో సిద్ధి, బుద్ధి, సమేత వినాయక స్వామివారి ఉత్సవమూర్తులకు ఉభయకర్తలు తీసుకొచ్చిన క్షీరంతో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఉత్సవమూర్తులకు సుగంధభరిత పుష్పాలు, పట్టుపీతాంబరాలతో అలంకరించి ఊరేగింపుగా వేంచేపు చేసి చంద్రప్రభ వాహనంలో కొలువుదీర్చారు. అనంతరం మంగళవాయిద్యాలు, కోలాటాలు, భజనల నడుమ స్వామివారిని పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారికి కర్పూర మంగళ హారతులిచ్చి.. మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్వీ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాబు పాల్గొన్నారు. ఉత్సవానికి కాణిపాకం, చినకాంపల్లె, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, తిరువణంపల్లె, బొమ్మసముద్రం, అగరంపల్లె, పుణ్యసముద్రం, ఎగెవమారెడు పల్లె, దిగువమారెడు పల్లె, సంతపల్లె, ఉత్తరబ్రహ్మణ పల్లె, కారకాంపల్లె గ్రామాల హరిజన సామాజిక వర్గీయులు ఉభయకర్తలు వ్యవహరించారు.

నేడు కామధేను వాహనం

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారు కామధేను వాహనంపై ఊరేగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం అభిషేకం రాత్రి, వాహన సేవ ఉంటుందన్నారు.

క్లుప్తంగా

పంట పొలాలపై ఏనుగుల దాడి


తుడుంవారిపల్లె వద్ద మామిడితోటలో సంచరిస్తున్న ఏనుగులు


పులిచెర్ల(కల్లూరు): మండలంలోని పాళెం పంచాయతీ తుడుంవారిపల్లె, కొంగరవారి పల్లె, కల్లూరు సమీపంలోని పేపర్ ఫ్యాక్టరీ ప్రాంతాల్లో మంగళవారం రెండు ఏనుగులు పంటపొలాలపై దాడి చేశాయి. పగటి పూటే ఇవి ఈ ప్రాంతాల్లో సంచరిస్తుండగా చుట్టుప క్కల వారు చూసి, భయభ్రాంతులకు గుర య్యారు. వారం రోజుల కిందట ఈ ప్రాం తాల్లో సంచరించిన ఏనుగులు మళ్లీ మంగళ వారం పట్టపగలే పంటలపై దాడి చేశాయి. ఇలా ఇళ్ల ముందుకే ఏనుగులు వస్తుండడంతో ఎప్పుడు దాడి చేస్తాయోనని ప్రజలు భయప డుతున్నారు.

జిల్లాలో సురక్ష వైద్యశిబిరాలకు విశేష స్పందన

చిత్తూరు రూరల్: జిల్లాలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. రెం డో రోజు 28 చోట్ల శిబిరాలు జరిగాయి. అ న్ని చోట్ల ఓపీ నమోదు, చెకప్, స్పెషలిస్టుల వారీగా ప్రత్యేక కౌంటర్లు, మందులు, మాత్రల పంపిణీకి కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలు అందించారు. క్యాం పును ముందస్తు ప్రణాళిక ప్రకారం నిర్వర్తిం చడంతో విజయవంతంగా పూర్తయింది. 28 క్యాంపులు నిర్వహించగా 11,455 ఓపీ లొచ్చాయి. ఇందులో జనరల్ ఓపీ 5,406, ఓటీజీ, జీవైఎన్ 970, పిడియాట్రిక్స్ 572, ఆర్థో 1,088, చర్మ సంబంధిత 446, అప్త మాలజీ 1,798, దంత సేవలకు 340, ఇత రసేవలు 835 చొప్పున్న వచ్చాయి. పీహె చ్‌సీ డాక్టర్లు 56 మంది, స్పెషలిస్టు డాక్టర్లు 71 మంది విధుల్లో పాల్గొన్ని శిబిరాలకు వచ్చిన ప్రజలకు వైద్యసేవలు అందించారు.

అంగరంగ వైభవం.. పోలేరమ్మ సంబరం


క్రాస్‌రోడ్డు సెంటర్ వద్ద వినూత్న శైలిలో ఏర్పాటు చేసిన భారీ ఆహ్వాన ఆర్చి (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మతల్లి



పోలేరమ్మ తల్లీ పాహిమాం అంటూ ప్రణామాలు.. ఆపదను తొలగించి ఆదుకో వమ్మా అంటూ వేడుకోళ్లు.. కరువు కాటకాలను కడతేర్చగా కదలిరావమ్మా అంటూ మడి భిక్షా లు.. పోతురాజుకు పొంగళ్లు.. వేయికళ్ల దుత్త లతో మొక్కుబడి సమర్పణలతో వెంకటగిరి జాతర అంగరంగ వైభవంగా సాగుతోంది. అట్ట హాసంగా నిర్వహించిన ఘటోత్సవంతో జన జాతర ఆరంభమైంది. రాష్ట్ర పండుగ హోదాకు తగ్గట్టు సంబరం అంబరాన్నంటుతోంది. విద్యుద్దీపాల వెలుగులో 'గిరి' దేదీప్యంగా విరా జిల్లుతోంది. సాంస్కృతిక కళాప్రదర్శనలతో అల రారుతోంది. రాజవంశీయుల సలహాల మేరకు నేదురుమల్లి పర్యవేక్షణలో అశేష భక్తజనుల కోసం సర్వం సిద్ధమైంది.

- వెంకటగిరి జాతరకు సర్వం సిద్ధం
- రాష్ట్ర పండుగకు భారీ ఏర్పాట్లు
- నేటి నుంచి పోటెత్తనున్న భక్తజనం
- విద్యుద్దీపకాంతులీనుతున్న పట్టణం

సైదాపురం/వెంకటగిరిరూరల్ : వెంకటగిరి పోలే రమ్మతల్లి జాతరను బుధ, గురువారాల్లో అట్టహా సంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఘటోత్సవంతో సంబరాలు మొదలైన కీలక ఘట్టాలు 4, 5వ తేదీల్లో సాగను న్నాయి. రాష్ట్ర పండుగగా పోలేరమ్మ జాతరను ప్రక టించిన తర్వాత ఆ హోదాలో సకలం సిద్ధం చేశారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో సన్నాహాలు చేపట్టారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకున్నారు. నిరంతరం అధికారులు, నేతలు, ప్రజా సంఘాల తో సమన్వయం చేసుకుంటూ వెంకటగిరి రాజా కుటుంబీకుల సలహాలు, సంప్రదింపులతో కా ర్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి రోజూ నిర్వ హిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఆకటుకుంటు న్నాయి. అలాగే ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. అమ్మవారి కటౌ ట్లతోపాటు విద్యుద్దీపాలతో పట్టణాన్ని శోభా యమానంగా అలంకరించారు.

నేడు క్రాకర్స్ షో

దసరా సందర్భంగా మైసూరు రాజా ప్యాలెస్‌లో నిర్వహించే క్రాకర్స్ షోను వెంకటగిరిలో ఈ ఏడాది చేపట్టనున్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన బాణసంచాతో జాతరకు కొత్త వెలుగులు తీసుకురానున్నారు.

పుట్టింటి నుంచి మెట్టింటికి..

పుట్టిల్లు కుమ్మరింట్లో బుధవారం పుట్టమన్నుతో పోలేరమ్మ తల్లి ప్రతిమను తయారు చేస్తారు. కాం పాళెంలో కాలిగంల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజ లు చేసి మెట్టినిల్లు అయిన జీనుగుల వారి వీధికి తీసుకువస్తారు. అక్కడ రజకులు చేతులమీదుగా పోలేరమ్మకు పూజలు నిర్వహించి మెట్టింటికి ఆహ్వానం పలుకుతారు. ప్రతిమకు కళ్లు, దిష్టి చుక్క పెట్టి, బంగారు ఆభరణాలతో అలంకరిస్తారు. అమ్మవారి ప్రతిమను అద్దంలో చూస్తూ కళ్లు అమర్చే ఘట్టం ఆకట్టుకుంటుంది. అనంతరం ప్ర త్యేకంగా తీర్చిదిద్దిన రథంపై పోలేరమ్మను కొలువు దీర్చి ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకు వస్తారు. బుధవారం రాత్రంతా ఈ వేడుక జరుగు తుంది.

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు


అమ్మవారి దర్శన టికెట్లు కొనుగోలు చేస్తున్న నేదురుమల్లి

పోలేరమ్మ ఆలయం సమీపంలో మంగళవారం రూ. 500, రూ. 200 టికెట్ల ప్రత్యేక కౌంటర్‌ను నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులు సైతం సులువగా అమ్మవారిని దర్శించుకునేలా చర్య లు చేపట్టామన్నారు. ఈ ఏడాది రూ. 500 టికె ట్‌కు 5 లడ్డూలు, రూ. 200 టికెట్‌కు రెండు లడ్డూలను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఉచిత దర్శనంలో వచ్చే ప్రతి భక్తుడికీ అమ్మ వారి ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు వివరిం చారు. ప్రతి ఒక్కరూ జాతర విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్ర మంలో గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, మున్సి పల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఢిల్లీబాబు, పోలేరమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పులి ప్రసాద్‌రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటే శ్వర్లు, నేతలు ఎల్.కోటేశ్వరరావు, ధనియాల రాధ, అర్జునగారి మురళి, చిట్టేటి హరికృష్ణ, చింతపట్ల మురళి పాల్గొన్నారు.

మడి భిక్షాలతో సందడి

జాతరలో మడి భిక్షాల సందడి ప్రత్యేకం. పోతురా జుకు పొంగలి పెట్టండి.. పగలక పోతే నా నెత్తిన కొట్టండి.. అంటూ వేపాకు నడుముకు కట్టుకుని వేయికళ్ల దుత్తలతో భక్తులు ఇంటింటా భిక్షాటన చేస్తారు.


సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షిస్తున్న నేదురుమల్లి కుటుంబీకులు, రాజవంశీయులు


కాంతారా వేషధారణలో కళాకారులు


తప్పెట్లతో కళాకారుల ప్రదర్శన..

డివైడర్‌ను ఢీకొన్న కారు.. షాక్‌తో వృద్ధురాలి మృతి

గంగవరం: కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన డంతో షాక్‌కు గురైన వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం జరి గింది. ఎస్‌ఐ ప్రతాప్ రెడ్డి కథనం మేరకు.. బెంగళూరుకు చెం దిన గిర్‌షోమ్(77), తన భార్య జామి నా(72), కొడుకు, కోడలు నలుగురు కలిసి కారులో చెన్నై నుంచి బెంగళూరుకు బయలు దేరారు. పలమనేరు– బెంగళూరు జాతీయ రహదా రిలోని మామడుగు క్రాస్ వద్ద కారు అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి గాయాలు కాలేదు. అయితే షాక్‌కు గురైన వృద్ధురాలు జామినా షాక్‌కు గురైంది. దీంతో ఆమెకు ఎలమనేరు ప్రభుత్వా స్పత్రిలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈవ్‌టీజర్‌కు దేహశుద్ధి


ఈవ్‌టీజర్‌ను బంధిస్తున్న స్థానికులు

పలమనేరు: కళాశాల కొచ్చే విద్యార్థినులను నిత్యం వేధిస్తున్న ఓ యువ కుడిని స్థానికులు పట్టుకుని కరెంటు స్తంభానికి కట్టి దేహశుద్ధి చేసిన సం ఘటన మంగళవారం పలమనేరు పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గంగవరం మండలం దండపల్లె కురప్పల్లెకు చెందిన చిరం జీవి అలియాస్ చిరు పట్టణంలోని రవి హార్డ్‌వేర్స్‌లో పనిచేస్తుండేవాడు. ఇలా ఉండగా పట్టణంలోని కళాశాలకు విద్యార్థినులు వెళ్లేటప్పుడు, కళా శాల వదిలిన తరువాత ఇంటికి వచ్చేటప్పుడు వారిని బజారు వీధిలో వేధిం చేవాడు. ముఖ్యంగా తన బైక్‌పై ర్యాష్‌గా వెళ్లి వారిని భయపెట్టడం, వారిపై వాటర్ ప్యాకెట్లతో నీటిని చిమ్మడం లాంటి వికృత చేష్టలు చేసేవాడు. దీనిపై మండిపడిన జీలాని క్రాస్‌కు చెందిన పలువురి అమ్మాయిల తల్లిదం డ్రులు పలుమార్లు హెచ్చరించినా లాభం లేకుండా పోయింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నా ఆకతాయి ఏమాత్రం బెదరకుండా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడేవాడు. దీనిపై ఆగ్రహించిన స్థానికులు ఈవ్‌టీజర్‌ను మంగళవారం బంధించి అక్కడిన కరెంట్ స్తంభానికి కట్టేసి చితకబాదారు. అనంతరం స్థానిక పోలీసులకు అప్పగించారు. దీనిపై స్థానిక పోలీసులు విచారణ జరు పుతున్నారు.

జిల్లాలో గ్రామసభలు

చిత్తూరు రూరల్: గాంధీజయంతిని పురస్క రించుకుని జిల్లా వ్యాప్తంగా పలు పంచాయ తీల్లో మంగళవారం సర్పంచ్‌ల అధ్యక్షతన సాధారణ గ్రామసభలు నిర్వహించారు. సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు సమక్షంలో సభలు జరిపారు. గతేడాదిపాటు జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. తర్వాత గ్రామాల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానించారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులపై కూడా తీర్మానం చేశారు. క్షేత్రస్థాయిలోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించేందుకు నిర్ణయాలు తీసుకున్నా రు. గ్రామసభలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని డీపీఓ లక్ష్మి ఆదేశించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

పెళ్లకూరు: నాయుడుపేట–పూతలపట్టు జాతీయ రహదారిపై ఎగువచావలి గ్రామం వద్ద మంగళవారం వేకువజామున లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. తమిళనాడులో ఇలుపూరుకు చెందిన సురేష్ ఇంట్లో గొడవ పెట్టుకుని తన మిత్రుడైన డ్రైవర్‌తో కలిసి లారీలో తిరుపతికి బయలుదే రాడు. ఈ క్రమంలో సురేష్ కుటుంబ సభ్యు లు కంగారు పడతారని డ్రైవర్ తన ఫోన్ ద్వారా వారికి సమాచారం అందించాడు. దీం తో ఆగ్రహించిన సురేష్ లారీ దిగేసి రోడ్డుపై నడుస్తుండగా బొగ్గు లోడ్‌తో బెంగళూరు వెళు తున్న మరో లారీ వెనక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మరణిం చాడు. మృతుడికి భార్య ఉంది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నాయుడుపేట ప్రభు త్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు తేజేష్


బ్యాడ్మింటన్ క్రీడాకారులతో మంత్రి ఆర్కేరోజా

నగరి : పట్టణానికి చెందిన పదో విద్యార్థి కేసీ తేజేష్ జాతీయస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక య్యాడు. ఇటీవల నంద్యాల జిల్లా మహానందిలో నిర్వహించిన సబ్ జూనియర్ బాల్‌బాడ్మింటన్ పోటీ ల్లో జిల్లా జట్టు ప్రతిభ చూపగా జట్టులోని కేసీ తేజేష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నేప థ్యంలో మంగళవారం తన నివాసంలోని మంత్రి కా ర్యాలయం వద్ద జిల్లా జట్టు క్రీడాకారులు, జాతీయ పోటీలకు ఎంపికైన కేసీ తేజేష్‌ను మంత్రి ఆర్కేరోజా అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ గోపి మాట్లాడుతూ స్థానికంగా క్రీడాకారులను ప్రోత్స హించడానికి మంత్రి ఆర్కే రోజా తరచూ నిర్వహి స్తున్న శిక్షణ శిబిరాలు, ఆమె అందిస్తున్న సహకారం పలువురు క్రీడాకారులు క్రీడల్లో రాణించడానికి ఉపయోగపడుతున్నాయన్నారు. జిల్లా నుంచి అంత ర్‌రాష్ట్ర పోటీలకు వెళ్లిన జట్టు బాగా రాణించిందని మంత్రికి తెలియజేశారు. జిల్లా జట్టులో ప్రతిభ చూపిన కేసీ తేజేష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపి కయ్యాడన్నారు. ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాయ్, బీఎస్‌పీ బాల్ బ్యాడ్మిం టన్ స్పోర్ట్స్ క్యాంపస్‌లో జరిగే జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్నాడని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ క్రీడలకు తనవంతు సహ కారం ఎప్పుడూ ఉంటుందని, దాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు రాణించాలన్నారు. ఈ కార్య క్రమంలో పీఈటీ పాండియన్, జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఇగ్లాజ్ అహ్మద్, భానుప్రకాష్, లక్ష్మీనర సింహారెడ్డి, రక్షణ్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి యత్నం


ఏటీఎంను పరిశీలిస్తున్న డీఎస్పీ, పోలీసులు

గుడిపాల: మండల కేంద్రంలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో మిషన్లను దుండగులు పగుల కొట్టే ప్రయత్నం చేసినప్పటికీ అందులోని నగదును మాత్రం తీయలేకపోయారు. ఏటీఎం కేంద్రానికి సంబంధించి కరెంట్ బిల్లులు కట్టక పోవడంతో విద్యుత్‌శాఖ వారు సరఫరా కట్ చేశారు. ఈ నేప థ్యంలో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ స్తంభం నుంచి వస్తున్న మెయిన్ వైర్‌ను మొదట్లో దుం డగులు కట్ చేశారు. ఆ తరువాత సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఏటీఎం మిషన్లు రెండు ఉండడం తో రెండింటినీ ధ్వంసం చేశారు. ఆపై అందులో ఉన్న నగదును కాజేసే ప్రయత్నం చేయగా దుండ గుల యత్నం ఫలించకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమాచారమందుకున్న సీఐ రవిశం కర్‌రెడ్డి, ఏఎస్‌ఐ మునివేలు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విరుపాక్షమ్మ ఆలయంలో..

నారగల్లు గ్రామంలోని విరుపాక్షమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. గడ్డపారలతో ఆలయం తలుపులు పగులగొట్టేందుకు ప్రయత్నిం చారు. అవి తెరుచుకోకపోవడంతో అక్కడి నుంచి వదిలివెళ్లిపోయారు. అలాగే వసంతాపురం గ్రామం లోని శ్రీకృష్ణ దేవాలయం వద్ద ఉన్న సీసీ కెమెరాను కూడా దుండగులు పగులగొట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రేణిగుంట : మండలంలోని తూకివారం సమీపంలో పుత్తూరు–తిరుపతి రోడ్డుపై మంగళవారం మధ్యా హ్నం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు.. చంద్ర గిరి మండలం కొట్టాలకు చెందిన వెంకటరమణ(35), తన స్నేహితుడు శీనయ్య(30)తో కలిసి ద్విచక్రవాహ నంపై జీవాగ్రానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో వెంకటరమణ అక్కడికక్కడే మ రణించాడు. తీవ్రంగా గాయపడిన శీనయ్యను 108లో తిరుపతి రుయాకు తరలించారు. మృతుడు వెంకటర మణ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకు నేవాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాన్ని ఎస్వీ మెడికల్ కాలేజీకి తరలిం చినట్లు ఎస్‌ఐ ధర్మారెడ్డి తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ.7.30 లక్షల సొత్తు స్వాధీనం


పట్టుబడిన సొత్తు, నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

పిచ్చాటూరు : మండలంలోని శ్రీరామా పురం వద్ద మంగళవారం ఉదయం ఆరు గురు అంతర్రాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పిచ్చా టూరు పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ శ్రీనివాస రావు వివరాలు వెల్లడించారు. ఈ ఏడా ది ఆగస్టు 30వ తేదీన అడవికొడియం బేడు గ్రామంలోని రేఖ, సురేష్ దంప తుల ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ సురేష్, ఎస్‌ఐ వెం కటేశ్వర్లు కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టా రు. ఈ క్రమంలో తమిళనాడు సరి హద్దులోని శ్రీరామాపురం వద్ద నింది తుల సంచారంపై సమాచారం అందడం తో దాడి చేసి ఎస్.పొన్నుమణి(27), ఎ.శంకర్ అలియాస్ అప్పు(26), సి.ఆ నందన్ అలియాస్ పాప(22), సి.అజి త్(23), కె.ప్రదీప్(24), ఆర్.నిత్యానం దం(23)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి సుమారు రూ.7.30 లక్షల విలువైన 102.5 గ్రాముల బం గారు ఆభరణాలు, 4 ద్విచక్ర వాహ నాలు, ఒక ఎల్‌ఈడీ టీవీని స్వాధీనం చేసుకున్నారు. కేవీబీ పురం మండలం లోని 4 ఇళ్లలో చోరీలకు పాల్పడి బం గారు, వెండి ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు అపహరించినట్లు, తమిళనా డులోని పెన్నాలూరు పేట, పాదిరేడు గ్రామాల్లో పలు దొంగతనాలకు పాల్పడి నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వీరందరూ పాత నేరస్తులని, ఇందులో ఏ1 ముద్దాయి పొన్నుమణి మీద ఆంధ్ర, తమిళనాడుల్లో మొత్తం 18 దోపిడీ, దొం గతనాల కేసులు ఉన్నట్లు డీఎస్పీ తెలి పారు. సేలం జైలులో 18 నెలలు ఉండి బయటకు వచ్చి మళ్లీ దొంగతనాలు ప్రారంభించాడన్నారు. ఏ2 శంకర్ మీద 12 దోపిడీ, దొంగతనాల కేసులు ఉ న్నట్లు వెల్లడించారు. పట్టుబడ్డ వారిలో పొన్నుమణి తమిళనాడులోని అరక్కో ణం చెందినవాడు కాగా, శంకర్ తిరు వళాంగాడు, ఆనందన్, అజిత్ ఇద్దరిదీ పిచ్చాటూరు మండలంలోని శ్రీరామాపు రం, ప్రదీప్ తమిళనాడులోని మె య్యూరు, నిత్యానందం పెన్నాలూరు పేటకు చెందిన వారుగా గుర్తించినట్లు వివరించారు. అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరిం చిన సీఐ సురేష్‌కుమార్, ఎస్‌ఐ వెంకటే శ్వర్లు, సిబ్బందిని డీఎస్పీ అభినందించి, రివార్డులు ప్రకటించారు.

ఎస్వీయూ క్యాంపస్ వద్ద కారులో మంటలు


మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

తిరుపతి సిటీ : ఎస్వీయూ క్యాంపస్‌లోని ప్రకాశం భవన్ వద్ద పార్క్ చేసిన మారుతీ సుజుకీ స్విఫ్ట్ కారు ఇంజిన్‌లో మంగళవారం ఒక్కసారిగా మం టలు చెలరేగాయి. సమీపంలోని విద్యార్థులు వెం టనే సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. సదరు కారు తమిళనాడుకు చెందిన లా విద్యార్థులకు చెందినదిగా ఫైర్ అధికారులు గుర్తించారు. ఇంజిన్ అధిక వేడి కారణంగా మం టలు చెలరేగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.